డిండిలో మాజీ మంత్రి హరీశ్‌రావుకు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ మంత్రి హరీశ్‌రావుకు స్వాగతం

డిండి, ఫిబ్రవరి 27: దోమలపెంట వద్ద ఉన్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1ను పరిశీలించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావును గురువారం డిండి మండల కేంద్రంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్‌తో జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఇంటింటికీ తెలుపాలని కార్యకర్తలకు సూచించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. స్వాగతం పలికిన వారిలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, కూసుకుట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గాదరి కిశోర్‌కుమార్, బూడిద భిక్షమయ్య గౌడ్, పల్లె రవికుమార్ గౌడ్, యాదయ్య యాదవ్, నాయకులు బిల్యానాయక్, చెరుకు సుధాకర్, పాల్వాయి స్రవంతి, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, కిశన్‌నాయక్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 27: క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, యువత క్రీడల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని 19వ వార్డు శ్రీనగర్ కాలనీలో ఫ్లైఓవర్ -11 ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం విజేతలకు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొండూరు సత్యనారయణ బహుమతులు అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సీహెచ్. రఘు, వినయ్, నారగోని వెంకన్న, శ్రవణ్ చారి, మారగోని గణేశ్ , బీఆర్ఏస్ వార్డు అధ్యక్షుడు కొంగరి సైదులు, నాయకులు కొప్పు శ్రీకాంత్, యాటల వెంకన్న, మేడి నరసింహ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

సదస్సుల నిర్వహణకు నిధుల కేటాయింపు


నిధుల మంజూరు పత్రం అందచేస్తున్న వీసీ అల్తాఫ్ హుస్సేన్

రామగిరి, ఫిబ్రవరి 27: మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెడ్‌క్రిస్ క్లబ్స్, పీర్‌లీడర్ కన్వెన్షన్ సదస్సుల నిర్వహణకు నిధులు కేటాయిస్తూ తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. మంజూరు పత్రాలను గురువారం తన చాంబర్‌లో ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.మద్దిలేటికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవితో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంజీయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో 'హెచ్ఐవీ అండ్ ఎస్‌టీఐ' పై నిర్వహించిన అవగాహన సదస్సుపై రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేశ్ సంతృప్తి వ్యక్తి చేశారని, అలాగే ఉమ్మడి జిల్లాలోని విద్యార్థులకు అవగాహన కలిపించేందుకు సదస్సుల నిర్వహణకు రూ.4.7 లక్షలను కేటాయించినట్లు చెప్పారు. నిధులు మంజూరుచేసిన ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీకీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేర్ పి.మద్దిలేటి మాట్లాడుతూ సదస్సుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఎంజీయూ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, సీఓఈ ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

టన్నెల్-1లో చిక్కుకున్న వారిని బయటికి తీయాలి

- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27: ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో చిక్కుకున్న 8 మంది కార్మికులను త్వరగా బయటకు తీసుకొచ్చే చర్యలను ప్రభుత్వం వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొరంగ మార్గంలో ప్రమాదం జరిగి ఐదు రోజులు దాటిందని, ప్రభుత్వం వారిని సురక్షితంగా బయటికి తీసుకొచ్చేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని కోరారు. 2006లో ప్రారంభమైన సొరంగం పనులు 19 ఏండ్లు గడిచినా పూర్తి కాకపోవడం నల్లగొండ జిల్లా ప్రజలకు శాపంగా మారిందన్నారు. ఈ సొరంగ మార్గం పూర్తయితే ఉమ్మడి జిల్లా పరిధిలో 4.30 లక్షల ఎకరాలకు సాగునీరు, 550 గ్రామాలకు తాగునీరు అందుతాయన్నారు. ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, నిధులు విడుదల చేయకపోవడం వల్లే నేటికీ పూర్తికాలేదన్నారు. రూ.2వేల కోట్ల బడ్జెట్ అంచనాలతో ఈ ప్రాజెక్టు ప్రారంభం కాగా.. జాప్యం కారణంగా అంచనా బడ్జెట్ విపరీతంగా పెరిగి వేల కోట్ల రూపాయలు పెట్టినా పూర్తికాని పరిస్థితి దాపురించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభించే ముందు నిపుణులతో అన్ని పరీక్షలు చేయించి ఉంటే ఈ ప్రమాదం జరుగకపోయి ఉండేదని తెలిపారు. సమావేశంలో సీపీఎం నాయకులు డబ్బికార్ మల్లేశ్, మల్లు గౌతంరెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27: పట్టణంలోని సబ్‌స్టేషన్ నుంచి గాంధీనగర్ ఫీడర్ లైన్ వరకు పనులు జరుగుతున్నందున శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. గాంధీనగర్, ఎంపీడీఓ కార్యాలయంతోపాటు పలు ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
వధువు కావలెను
ఆర్య వైశ్య అబ్బాయి 1989, M.Ed. పార్ట్ టైమ్ లెక్చరర్, వ్యవసాయం, 14x2=28 వేలు, ఆస్థి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డు.
NLG-
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసినదిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | హుజూర్‌నగర్ : 9182777638

ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

- జిల్లా వ్యాప్తంగా ఓటుహక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయులు
- పటిష్ట బందోబస్తు మధ్య బ్యాలెట్ బాక్స్‌లు జిల్లా కేంద్రానికి తరలింపు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27: నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని పది మండలాల్లో మొత్తం 1,314 మంది ఓటర్లు ఉండగా 1,248 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 94.98 శాతం పోలింగ్ నమోదైంది. అడవిదేవులపల్లి మండలంలో 8 మందికి అందరూ ఓటు వేయడంతో వందశాతం పోలింగ్ నమోదు కాగా, వేములపల్లి మండలంలో అత్యల్పంగా 88.89 శాతం నమోదైంది. మాడ్గులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో 32 మంది ఓటర్లకు 30 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాడ్గులపల్లి పోలింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, మిర్యాలగూడ బకల్‌వాడీ పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ తనిఖీ చేశారు.

మాడ్గులపల్లి : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

నల్లగొండలోని ఎన్‌జీ కాలేజీ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు బారులు దీరిన ఉపాధ్యాయులు

నకిరేకల్ నియోజకవర్గంలో..

నకిరేకల్ : మండలంలో 97.52 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మొత్తం 202 ఓటర్లుకు గాను 197 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 134 మంది పురుషులు, 63 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో వందశాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 68 మంది ఓటర్లకు గానూ అందరూ ఓటుహక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని సీఐ కొండల్‌రెడ్డి, తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎస్ఐ రవీందర్ పరిశీలించారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 63 ఓట్లు ఉండగా 59 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 41 మంది పురుషులు, 18 మంది మహిళలు ఉన్నట్లు తాసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. డీఎస్పీ శివరాంరెడ్డి కేంద్రాన్ని తనిఖీ చేశారు.

చిట్యాల : మండల కేంద్రంలో 98.058 శాతం ఓటింగ్ నమోదైనట్లు తాసీల్దార్ కృష్ణనాయక్ తెలిపారు. మొత్తం 103 మందికి గానూ 101 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, ఇందులో 72 మంది పురుషులు, 30 మంది మహిళలు ఉన్నట్లు పేర్కొన్నారు.

శాలిగౌరారం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 65 మంది ఓటర్లకు గానూ 60 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో 9 మంది మహిళలు, 51 మంది పురుషులు ఉన్నారు. పోలింగ్ కేంద్రాలను సీఐ కొండల్‌రెడ్డి, ఎస్ఐ సైదులు పరిశీలించారు.

సాగర్ నియోజకవర్గంలో..

హాలియా : అనుముల మండలంలోని పోలింగ్ కేంద్రంలో మొత్తం 91 మంది ఓటర్లకు గానూ 86 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 94.51 శాతంపోలింగ్ నమోదైంది. పెద్దవూర మండలంలో 103 ఓట్లకు గానూ 94 ఓట్లు పోలై 91.26 శాతం పోలింగ్ నమోదైంది.

నందికొండ : నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 103 ఓటర్లకు గానూ 94 ఓట్లు పోలయ్యాయి.

నిడమనూరు : మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో 49 ఓటర్లకు 47 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 95.92 శాతం పోలింగ్ నమోదైనది. తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, ఏఎస్ఐ కె.జోజి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

గుర్రంపోడ్ : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 26 మంది ఓటర్లకుగానూ 25 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ప్రిసైడింగ్ అధికారి అశోక్ కుమారు, అసిస్టెంట్ అధికారి సందీప్‌రెడ్డి తెలిపారు.

త్రిపురారం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 77 మంది ఓటర్లు ఉండగా 75 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 23 మంది మహిళలు, 54 మంది పురుషులు ఉన్నారు. రూట్ ఆఫీసర్ జంగాల కృష్ణయ్య, తాసీల్దార్ గాజుల ప్రమీల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

తిరుమలగిరి(సాగర్) : స్థానిక జడ్పీహెచ్ఎస్ పోలింగ్ కేంద్రంలో 95 శాతం పోలింగ్ నమోదైనట్లు తాసీల్దార్ అనిల్ తెలిపారు. మొత్తం 41 ఓటర్లకు 39 పోలైనట్లు పేర్కొన్నారు. ఎస్ఐ వీరశేఖర్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మునుగోడు నియోజకవర్గంలో...

చండూర్ : మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో 68 ఓటర్లకు గానూ 67 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మర్రిగూడ : మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో 67 ఓటర్లకు గానూ 66 మంది ఓటేయడంతో 98.5శాతం పోలింగ్ నమోదైనట్లు తాసీల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు. వీరిలో 36 మంది పురుషులు,30 మంది మహిళలు ఉన్నారు. చండూరు ఆర్డీఓ శ్రీదేవి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మర్రిగూడ(నాంపల్లి) : నాంపల్లి మండలంలో 33 మంది ఓటర్లకు గానూ అందరూ ఓటు వేయడంతో 100శాతం పోలింగ్ నమోదైనట్లు తాసీల్దార్ దేవాసింగ్ తెలిపారు.

మునుగోడు : మండలంలో 58 మంది ఓటర్లకు 57 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 98.28 పోలింగ్ శాతం నమోదైంది. ఆర్డీఓ శ్రీదేవి, తాసీల్దార్ నరేందర్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

గట్టుప్పల్ : మండలంలో 21 మంది ఉపాధ్యాయులకు అందరూ ఓటు వేయడంతో వందశాతం పోలింగ్ నమోదైనట్లు తాసీల్దార్ రాములు తెలిపారు.

దేవరకొండ నియోజకవర్గంలో..

చందంపేట(దేవరకొండ) : దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గ పరిధిలో 556 ఓట్లకు గానూ 521 ఓట్లు పోలై 93 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆర్డీఓ రమణారెడ్డి తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. చందంపేట పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ పరిశీలించారు. ఆయన వెంట తాసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ సతీశ్, అనిల్ ఉన్నారు. దేవరకొండ మండలంలో 224 ఓట్లకు గానూ 207 పోలయ్యాయి, డిండి మండలంలో 55 ఓట్లకు 52, చందంపేట మండలంలో 24 ఓట్లకు 16, నేరేడుగొమ్ములో 12 ఓట్లకు 12, పీఏపల్లి మండలంలో 35 ఓట్లకు 33, గుడిపల్లి మండలంలో 12 ఓట్లకు 11, కొండమల్లేపల్లిలో 83 ఓట్లకు 80 ఓట్లు పోలయ్యాయి. చింతపల్లి మండలంలో 87 ఓట్లకు 86 ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు.

నల్లగొండ సిటీ : కనగల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలో మొత్తం 28 మంది ఓటర్లు ఉండగా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తాసీల్దార్ పద్మ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత

బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి : నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన నాలుగు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ శరత్‌చంద్ర పవార్ గురువారం పరిశీలించారు. పట్టణంలోని పలు కేంద్రాల్లో బందో బస్తును పర్యవేక్షించి, పోలీసులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐలు రాఘవరావు, ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐలు రావుల నాగరాజు, శంకర్ ఉన్నారు. పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను నల్లగొండ ఆర్డీఓ ఆశోక్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట నల్లగొండ తాసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

చందంపేట : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి

నేరేడుగొమ్ము పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకొని సిరాగుర్తు చూపుతున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ : పట్టణంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు

మర్రిగూడ : జడ్పీహెచ్ఎస్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీస్తున్న ఆర్డీఓ శ్రీదేవి

నకిరేకల్ : జడ్పీహెచ్ఎస్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసి సిరాగుర్తు చూపుతున్న మహిళా ఉపాధ్యాయులు

నార్కట్‌పల్లి : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి, తాసీల్దార్ వెంకటేశ్వర్లు

త్రిపురారం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయులు

పోలింగ్ కేంద్రం నుంచి బ్యాలెట్ బాక్స్‌లను స్ట్రాంగ్‌రూమ్‌కు తరలిస్తున్న సిబ్బంది

జాతీయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకించాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

సమావేశంలో మాట్లాడుతున్న పశ్య పద్మ

రామగిరి, ఫిబ్రవరి 27: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం ద్వారా రైతులకు అన్యాయం జరుగుతుందని, దీనిని వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండలోని మగ్దూమ్ భవనంలో నిర్వహించిన సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గతంలో మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చినప్పుడు రైతులు 13 నెలలపాటు జరిపిన పోరాటం ఫలితంగా వాటిని వెనక్కి తీసుకుందని గుర్తు చేశారు. ఇప్పుడు రైతు వ్యతిరేక చట్టాలను వ్యవసాయ మార్కెట్ విధానం ద్వారా అమలు చేయడానికి ప్రధాని మోదీ పూనుకున్నాడన్నారు. ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్తంగా రైతాంగం రెండవ దశ ఉద్యమానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇప్పటికే కేరళ, పంజాబ్ రాష్ట్రాలు జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీల్లో తీర్మానం చేశాయని, తెలంగాణ కూడా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రుణమాఫీ, రైతుభరోసా పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉజ్జిని యాదగిరిరావు, సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ మొయినొద్దీన్, జిల్లా కార్యదర్శి గురజ రామచంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు దేప సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదానికి ప్రభుత్వానిదే బాధ్యత

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం

సమావేశంలో మాట్లాడుతున్న బండ శ్రీశైలం

మునుగోడు, ఫిబ్రవరి 27 :ఎస్ఎల్‌బీసీ టన్నల్‌లో జరిగిన ప్రమాదానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదం జరిగి ఐదు రోజులు గడుస్తున్నా టన్నెల్‌లో ఉన్న కార్మికులు, అధికారుల ఆచూకీ కనుగొనలేక పోవడం దురదృష్టకరమన్నారు. టన్నెల్‌లో పల పనుల్లో నాణ్యతా లోపం వల్లే ప్రమాదం జరిగిందన్నారు. సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యుడు సాగర్ల మల్లేశ్, మండల కార్యదర్శి వేముల లింగస్వామి, నాయకులు మిర్యాల భరత్‌కుమార్,

వరికుప్పల ముత్యా లు, యాదయ్య, దొండ వెంకన్న పాల్గొన్నారు.

రేపటి నుంచి నిరుద్యోగ యువతకు శిక్షణ

రామగిరి, ఫిబ్రవరి 27: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కస్టమర్ సర్వీస్ రంగంలో ఇంటర్నషిప్‌లో భాగంగా శిక్షణ అందిస్తున్నట్లు హైదరాబాద్‌కు చెందిన హెచ్ ఆర్‌హెచ్ నెక్స్ సర్వీస్ పబ్లిక్ లిమిటెడ్ హెచ్ఆర్ వై. ప్రియా మాధురి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1 నుంచి ఏప్రిల్ 10 వరకు నల్లగొండలోని ఐటీ టవర్‌లో నిర్వహించే శిక్షణకు 18 సంవత్సరాలు పైబడిన ఇంటర్ విద్యార్హత ఉండి హిందీ, ఇంగ్లీశ్, తెలుగు భాషలు వచ్చిన వారు అర్హులని పేర్కొన్నారు. శిక్షణకు ఎంపికైన వారికి రూ. 11, 500 స్టైఫండ్ అందిస్తామని, ప్రతిభ చూపిన 50 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

చిట్యాల, ఫిబ్రవరి 27 : కుటుంబ కలహాలతో ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ ఎన్.ధర్మ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉడుగు శ్యాంసుందర్ (29) కొంత కాలంగా మద్యానికి బానిసై తరుచూ భార్య, తల్లితో గొడవ పడుతున్నాడు. బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి పూలమ్మ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నకిరేకల్‌లో చికెన్ మేళా

నకిరేకల్, ఫిబ్రవరి27 : నకిరేకల్ పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్ గురువారం సాయంత్రం వెన్‌కాబ్, పౌల్ట్రీ బ్రీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చికెన్ మేళా నిర్వహించారు. 2500 కేజీల చికెన్, ఉడకబెట్టిన గుడ్లను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ బ్రాంచ్ మేనేజర్ బట్టు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కోళ్లకు బర్డ్‌ఫ్లూతో మృతి చెందుతున్నాయనే ప్రచారంతో చికెన్ అమ్మకాలు తగ్గి వ్యాపారులు, చికెన్‌షాపు నిర్వాహకులు దివాలా తీస్తున్నారన్నారు. చికెన్‌ను 70 సెంటిగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉడకబెడితే ఎలాంటి నష్టం వాటిల్లదని, ఉడకబెట్టిన గుడ్డును తినడం వల్ల శరీరానికి పోషకాలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్, ట్రేడర్స్ గునగంటి నాగరాజు, గునగంటి శ్రీనివాస్, కొండ రాంబాబు, నాగమల్లేశ్వర రావు పాల్గొన్నారు.

ఛాయా సోమేశ్వరాలయంలో అగ్నిగుండాలు

అగ్నిగుండాలు నిర్వహిస్తున్న అర్చకులు

రామగిరి, ఫిబ్రవరి 27: శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నల్లగొండలోని ఛాయా సోమేశ్వరాలయంలో గురువారం తెల్లవారుజామున అగ్నిగుండాలు నిర్వహించారు. రాత్రి ఆలయం ఎదుట ఉన్న కోనేరులో స్వామి అమ్మవార్ల తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ అధికారులు, అభివృద్ధి కమిటీ చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

భక్తులకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27: పట్టణంలోని శివాలయంలో మహా శ